# Visit of External Affairs Minister to Russia (July 7-9, 2021)

July 06, 2021

## విదేశీ వ్యవహారాల మంత్రి రష్యా పర్యటన (జూలై 7-9, 2021)

జూలై 06, 2021

1. విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ 2021 జూలై 7-9 తేదీల్లో రష్యన్ ఫెడరేషన్‌లో అధికారికంగా పర్యటించనున్నారు.

2. ఈ పర్యటన సందర్భంగా, విదేశీ వ్యవహారాల మంత్రి తన సహచర రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ లావ్రోవ్‌తో సమావేశం అవుతారు. కోవిడ్-19 మహమ్మారిపై పోరాటంతో సహా మొత్తం ద్వైపాక్షిక సంబంధాలన్నింటిపైనా చర్చలు జరిగే అవకాశం ఉంది అలాగే వివిధ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై వారు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

3. రష్యన్ ఫెడరేషన్ ఉప ప్రధాన మంత్రి అదేవిధంగా వాణిజ్యం, ఆర్థికం, శాస్త్ర-సాంకేతిక మరియు సాంస్కృతిక సహకారం (ఐఆర్ఐజీసీ-టీఈసీ)పై భారత్-రష్యా అంతర్ ప్రభుత్వ కమిషన్‌కు సంబంధించి తన సహచర రష్యా అధిపతి అయిన గౌరవనీయ యూరీ బోరిసోవ్‌తో కూడా విదేశీ వ్యవహారాల మంత్రి సమావేశం కానున్నారు. అంతర్జాతీయ వ్యవహారాలపై స్టేట్ డ్యూమా కమిటీ చైర్మన్ గౌరవనీయ శ్రీ లియోనిడ్ స్లట్‌స్కీతో సైతం ఆయన భేటీ అవుతారు.

4. "మారుతున్న ప్రపంచంలో భారత్-రష్యా సంబంధాలు" అనే అంశంపై మాస్కోలోని ప్రతిష్టాత్మక ప్రిమకోవ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వరల్డ్ ఎకానమీ & ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డా. ఎస్. జైశంకర్ ప్రసంగించనున్నారు.

5. ఇరు దేశాల మధ్య తరచుగా జరుగుతున్న ఉన్నత స్థాయి పర్యటనలకు కొనసాగింపుగా ఈ పర్యటన జరగనుంది. 2021 ఏప్రిల్‌లో రష్యా విదేశాంగ మంత్రి న్యూఢిల్లీని సందర్శించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న 'ప్రత్యేకమైన మరియు విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ పర్యటన దోహదం చేయనుంది.

**న్యూఢిల్లీ**

**జూలై 06, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.